TEL: T/TG/ 2024/0814

మన తెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక :100 | బుధవారం 27-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

కౌన్ బనేగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి..?

◆ ఫడ్నవీస్ సీఎం, షిండే-పవార్ డిప్యూటీ సీఎం.. మహారాష్ట్ర ప్రభుత్వ ఫార్ములా సెట్ అయిందా?

మహారాష్ట్ర: మహాయుతికి చెందిన నాయకులు ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుపై చర్చిస్తారని సమాచారం. కౌన్ బనేగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి..! ఇంకా చెప్పాలంటే కిస్సా కుర్సీకా. ఇప్పుడు మహారాష్ట్రలో ఎక్కడ చూసినా ఇదే చర్చ. కలిసి పోటీచేసి గెలిచిన మూడు పార్టీలు, ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠం కోసం గట్టిగా లాబీయింగ్ చేస్తున్నాయి. బలాలు చాటుతూ మూడు పార్టీలు బిజీగా ఉన్నాయి. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మహాయూతి నియోజక వర్గ సమావేశాల పర్వం కొనసాగుతోంది. ఇదిలా ఉంటే మహారాష్ట్రలో ఒక ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చనే వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెబుతున్నా అధికారికంగా మాత్రం ఇంకా వెల్లడి కాలేదు.

2

వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం

- స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్
- రూ.6 వేల కోట్ల బడ్జెట్‌తో కేంద్ర కేబినెట్ ఆమోదం
- ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఆర్‌అండ్‌డీ లేబొరేటరీలకు ఎంతో ప్రయోజనకరం
- స్కాలర్ రీసెర్చ్, జర్నల్ ప్రచురణలకు అందరికీ యాక్సెస్
- లేబోరేటరీల మెరుగుదలకు తోడ్పాటు

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' అనే నూతన పథకానికి పచ్చజెండా ఊపింది. స్కాలర్ రీసెర్చ్ ఆర్టికల్స్, జర్నల్ ప్రచురణలకు దేశవ్యాప్తంగా యాక్సెస్ కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకానికి ఆమోదం తెలిపింది. 2025, 2026, 2027 వరుసగా మూడు క్యాలెండర్ సంవత్సరాలకు గానూ మొత్తం రూ.6,000 కోట్ల బడ్జెట్‌ను ఈ పథకానికి కేటాయిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పథకం పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుందని, వినియోగం సులభంగా ఉంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఉన్నత విద్యా

మిగతా 2లో

చిట్టినాయుడికి చిప్ దొబ్బింది

రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

- వాస్తవాలను ప్రశ్నిస్తే సైకోని అవుతానా?
- మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమెవ్వరు
- తప్పు మీరు చేసి మా మీద రుద్దే యత్నాలు
- తప్పుల మీద తప్పులు చేస్తున్న శాడిస్టు సీఎం
- కేంద్ర ప్రాజెక్టులు రాష్ట్రం పరిధిలో ఉంటాయా
- అవన్నీ కేంద్రం అదానీకి ఇచ్చినవేనని స్పష్టం

హైదరాబాద్ : తాము అదానీని ఎంకరేజ్ చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నీ లెక్క ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఫ్రస్ట్రేషన్‌లో తనను తిడుతున్నావ్ సరే తనకు ఏమీ ఫరక్ పడదన్నారు.

ప్రశ్నిస్తే తాను సైకోనా అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కొండారెడ్డిపల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా అని నిలదీశారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివని ఫైరయ్యారు. ఏం చేస్తావో చేసుకో, తాము నీకు భయపడేవాళ్ల కాదన్నారు.

రాహుల్ గాంధీ సీరియస్‌తోనే..

అదాని అంశంపై కెటిఆర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ మొట్టికాయలు వేయడం వల్లే సీఎం రేవంత్ అదానీ ఇచ్చిన వంద కోట్లు తిరస్కరించారని ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. రాహుల్ తిట్టినందుకు రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో

మిగతా 2లో

- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- రాజ్యాంగం ఆమోదించి నేటికి 75 ఏండ్లు
- పోస్టేజ్ స్టాంప్, నాణెం ఆవిష్కరించిన ముర్ము
- మైథిలీ, సంస్కృత భాషల్లో రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ
- సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదం
- పార్లమెంట్ వేదికగా ప్రత్యేక కార్యక్రమం పాల్గొన్న ఉప రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్, ఎంపీలు

ప్రగతిశీలతకు మార్గదర్శి మన రాజ్యంగం - ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మన రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి వంటి లక్ష్యాలను అందుకున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటితో 75 సంవత్సరాలు పూర్తవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము.. అయిదేండ్ల పోస్టేజ్ స్టాంప్‌ను, ఓ నాణాన్ని రిలీజ్ చేశారు. అలాగే మైథిలీ, సంస్కృత భాషల్లో ముద్రించిన రాజ్యాంగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సహా లోకసభ, రాజ్యసభ సభ్యులంతా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రసంగించారు. దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మౌలిక సదుపాయలు కల్పిస్తున్నాం..

సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని రాష్ట్రపతి

మిగతా 2లో



పాన్‌కార్డులు మార్చేసిన కేంద్ర ప్రభుత్వం.. పాతవి పని చేయవా?

- క్యూఆర్ కోడ్‌లో రానున్న కొత్త పాన్ కార్డులు
- అందుబాటులోకి రానున్న మెరుగైన డిజిటల్ సేవలు మరింత పటిష్ఠం కానున్న డేటా భద్రత
- అప్‌డేట్ కానున్న ప్రస్తుత విధానం
- రూ.1,435 కోట్ల వ్యయంతో 'పాన్ 2.0 ప్రాజెక్ట్'కు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ : దేశంలో పన్నులకు సంబంధించిన పరిపాలనను ఆధునికీకరించేందుకు 'పాన్ 2.0' ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రూ.1,435 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమానికి కేంద్ర కేబినెట్ సోమవారం ఆమోదం కూడా తెలిపింది. దీంతో త్వరలో క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన కొత్త వెర్షన్ పాన్‌కార్డులను వినియోగదారులు అందుకోనున్నారు. 'పాన్ 2.0' అనేది ఒక 'ఈ-గవర్నెన్స్ ప్రాజెక్ట్'. మెరుగైన డిజిటల్ సేవలతో చెల్లింపుదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశం. ఈ ప్రాజెక్టులో పాన్/టాన్ 1.0 ఎకో-సిస్టమ్ అప్‌గ్రేడ్ అవుతుంది. పాన్ 2.0లో టెక్నాలజీతో కూడిన సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఏం మార్పులు వస్తాయి?

కొత్త పాన్ ప్రాజెక్ట్ ఆచరణలోకి వస్తే ఇప్పటికే వినియోగంలో ఉన్న విధానంలో సమగ్రమైన మార్పులు వస్తాయి. నిర్దిష్ట రంగాలలో వ్యాపార కార్యకలాపాలకు యూనిఫైడ్ ఐడెంటిఫైయర్‌గా నూతన పాన్‌కార్డ్ పనిచేస్తుంది. అంతేకాదు పన్ను దాఖలు సులభతరంగా మారిపోతుంది. వివిధ ప్రక్రియల ఏకీకరణ కూడా మరింత సులభతరం అవుతుంది. పాన్‌కార్డు వినియోగదారుల సౌలభ్యం, అన్ని సేవలు అందుబాటులో ఉండేలా ఒక యూనిఫైడ్ పోర్టల్ కూడా అందుబాటులోకి వస్తుంది. కేంద్రీకృతమైన ఈ ప్లాట్‌ఫామ్‌పై ఒకేచోట అన్ని పాన్ సంబంధిత సేవలు లభిస్తాయి. నూతన పాన్ విధానంలో సైబర్ సెక్యూరిటీ చర్యలు

మిగతా 2లో

ఉద్ధవ్ ఠాక్రే.. కొంప ముంచింది అదేనా..

మహారాష్ట్ర: రాజకీయ నాయకులు సహజంగానే మంచి అవకాశాలు ఉన్న వర్గాల వైపు ఆకర్షితులవుతారు. పైగా వారు ఏ భావజాలాన్ని ఇష్టపడి వచ్చారో ఆ భావజాలం పార్టీలో కొరవడినప్పుడు, తమకు నచ్చిన భావజాలం కల్గిన ఇతర పార్టీల్లోకి ఫిరాయించేందుకే ఆసక్తి చూపుతారు. రాజకీయాల్లో ఒక్క పరాజయంతో కథ ముగిసింది అనుకోవడం అవివేకమని

మిగతా 2లో

న్యాయవ్యవస్థ ఉన్నది ప్రతిపక్ష పాత్ర పోషించడానికి కాదు..

2లో

- రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్
- మీడియా, దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థల పాత్ర కూడా తామే పోషించాల్సి వస్తోందన్న రాహుల్
- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ప్రత్యేక స్థానం ఉందన్న జస్టిస్ చంద్రచూడ్
- న్యాయ వ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్న అపోహ చాలామందిలో ఉందన్న మాజీ సీజేఐ

సమానత్వం రాజ్యాంగం అభిమతం

- ఇది అన్ని మతాలకు పవిత్ర గ్రంథం: చంద్రబాబు
- రాజ్యాంగ దుర్వినియోగం తగదు
- ఓటుతో జనమే బుద్ధి చెబుతారు
- రాజ్యాంగం మంచిదే... అమలు చేసేటోళ్లే చెడ్డోళ్లు కావొద్దు
- ఇక విద్యార్థులకు రాజ్యాంగప్రతితో అవగాహన
- ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి
- సచివాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వెలగపూడి : భారత రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని సీఎం చంద్రబాబు అన్నారు. 299 మంది విశిష్ట వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు.. పదకొండు మంది ఏపీ

మిగతా 2లో

కౌన్ బనేగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి..?

ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి మహాయుతిలో అజిత్ వర్గానికి ఎలాంటి అభ్యంతరం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఫడ్నవీస్ సీఎం అయితే, ఏకనాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులు కావచ్చు. అంటే ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఏంలు. కూటమి పాత ఫార్ములాను అమలు చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. షిండేకు డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వంటి భారీ శాఖలు ఇవ్వవచ్చు. అలాగే తమ పార్టీ కోటా నుంచి 10 లేదా 12 మంది మంత్రులు కావాలంటున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో అజిత్ పవార్‌కు డిప్యూటీ సీఎంతో పాటు ఆర్థిక శాఖ కూడా దక్కవచ్చని సమాచారం. దీంతోపాటు దాదాపు 10 మంత్రి పదవులు కూడా ఆయన పార్టీ ఖాతాలోకి రావచ్చు. ఇది కాకుండా బీజేపీ కోటా నుండి 20 లేదా 22 మంది మంత్రులను చేయవచ్చు. అయితే సీఎం షిండే లాడ్లీ బెహన్ స్కీమ్ తీసుకొచ్చి రెండున్నరేళ్లు మంచి పని చేశారని, అందుకే మొదట్లో ఆయనకు మరోసారి సీఎం పదవి దక్కాలని షిండే శివసేన కోరుతోంది. మరోవైపు, ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ తమ తమ పార్టీల నాయకులుగా ఎన్నికయ్యారు. దీని తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వంతో మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నేతల సమావేశం ఉంటుంది. సీఎం పేరును ఖరారు చేస్తారని తెలుస్తోంది. అయితే ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారన్న సమాచారం బలంగా వినిపిస్తోంది. అయితే సీఎం పదవిని ఆశిస్తున్న ముగ్గురు నేతల వాదన ఎలా ఉందో చూద్దాం.. తాము ఈ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించామని దేవేంద్ర ఫడ్నవీస్ అంటున్నారు. అంతేగాకుండా, కూటమి కోసమే తాను డిప్యూటీ సీఎంగా పనిచేశానని ఆయన చెప్పుకుంటున్నారు. అంతేగాకుండా ప్రధాని నరేంద్ర మోదీపై ఉన్న నమ్మకంతోనే కూటమికి భారీ విజయం దక్కిందని ఫడ్నవీస్ వాదిస్తున్నారు. ఇక ఏక్‌నాథ్ షిండే మళ్లీ ముఖ్యమంత్రి సీటును ఆశిస్తున్నారు. తన రెండున్నరేళ్ల పాలనకు ఈ ఎన్నికల్లో జనామోదం లభించిందని ఆయన అంటున్నారు. అంతేగాదు, బీజేపీ కోసం తాను శివసేనను చీల్చినట్లు గుర్తుచేస్తున్నారు.

అలాగే, అజిత్ పవార్‌ను నమ్ముకోవద్దంటూ షిండే సలహా ఇస్తున్నారు. ఫడ్నవీస్, షిండేకి తగ్గకుండా నేత అజిత్ పవార్ కూడా సీఎం రేసులో ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఆయన పార్టీ నేతలు ఈ పాయింట్‌ను వినిపిస్తున్నారు. కావాలని ఎవరు మాత్రం కోరుకోరు అంటూ అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ అంటున్నారు. మరోవైపు అజిత్ పవార్ అన్ని వర్గాల కోసం పనిచేశారని ఆ పార్టీ నేత ధీరజ్ శర్మ చెబుతున్నారు. ఆయన ఇంకో అడుగు ముందుకేసి, సీనియారిటీ ప్రకారం అజిత్ పవార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మహాయుతికి చెందిన నాయకులు ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు ఈరోజు(నవంబర్ 25) ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుపై చర్చిస్తారని సమాచారం. కాగా, నిన్న ముంబైలో శివసేన షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు. ఇందులో పార్టీ శాసనసభా పక్ష నేతగా ఏకనాథ్ షిండే పేరును ఉదయ్ సమంత్ సమర్పించగా, అది ఏకగ్రీవంగా ఆమోదించారు. శివసేన నేతలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏక్నాథ్ షిండేకు తన పార్టీ నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారాన్ని ఇచ్చారు. ఎన్సీపీ కూడా పార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా అజిత్ పవార్‌ను ఎన్నుకుంది.

సీఎం పదవి కోసం పోటీ జరుగుతున్న మహారాష్ట్రలోని మహాయుతి కూటమిలో బలాబలాలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ఫడ్నవీస్ నేతృత్వంలో పోరాడిన బీజేపీకి 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఇక శివసేన షిండే పార్టీకి 57 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. మరోవైపు అజిత్ పవార్ నేతృత్వంలోని తరపున 41 మంది ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచారు.

చిట్టినాయుడికి చిప్ దొబ్బింది

మాట్లాతున్నారని మండిపడ్డారు కెటిఆర్.

చిట్టినాయుడికి చిప్ దొబ్బినట్లు అనిపిస్తున్నదని అంటూ అదానీతో బీఆర్ఎస్ అనుబంధం ఉందని రేవంత్ ఆరోపించారని అయితే అందులో నిజం లేదన్నారు..

ఆ ప్రాజెక్టులు రాష్ట్రం పరిధిలో ఉంటాయా?

జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా?. రక్షణ శాఖ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయా?. ఎంపీగా పనిచేసినోడికి ఈ మాత్రం తెలియదా?. 700 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రాజెక్టు కూడా కేంద్రానిదే. డ్రైపోర్ట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. కేంద్రం అనుమతి ఇస్తే డ్రైపోర్టు నిర్మాణం జరుగుతుంది ఇవన్నీ కేంద్రం అదానికి ఇచ్చిన కాంట్రాక్ట్ లని వివరించారు.. ఇవన్నీ మాకు అంటగట్టడమే ఏమిటని రేవంత్ ను నిలదీశారు. దావోస్లో తాను అదానీని బరాబర్ కలిశానని స్పష్టం చేశారు. మీ మాదిరి కోహినూరులో కాళ్ళు పట్టుకోలేదని చురుకలంటించారు. కేసీఆర్ హాయాంలో అదానీని ఎప్పుడు ప్రోత్సహించలేదని, . అదానీకి రేవంత్ రెడ్ కార్పెట్ వేస్తే.. మేం రెడ్ సిగ్నల్ చూపిందామని వివరించారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఢిల్లీ నుంచి 8 రూపాయలు కూడా తీసుకురాలేదని, .28సార్లు ఢిల్లీ వెళ్ళి.. రేవంత్ 28 రూపాయలు కూడా తీసుకురాలేదని కెటిఆర్ గుర్తు చేశారు.. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 48 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారన్నారు., వాంకిడి గురుకుల విద్యార్థి శైలజది ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. తల్లిదండ్రుల మాదిరి చూసుకోవాల్సిన ప్రభుత్వమే విద్యార్థులను చంపేస్తోందన్నారు. గురుకుల విద్యార్థుల హత్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం'అని కేటీఆర్ హెచ్చరించారు.

అలసిపోకుండా ఉండాలంటే..

కొందరు ఉదయం ఉత్సాహంగా నిద్రలేచినా.. మధ్యాహ్నానికే నీరుగారిపోతుంటారు. నీరసంతో తోటకూర కాడల్లా వాడిపోతారు. కునుకుపాట్లు పడుతుంటారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే చాలామంది.. తక్షణ శక్తి కోసం చాక్లెట్లు తినడం, కాఫీ లేదా ఎన్జరీ డ్రింక్ తాగే ప్రయత్నం చేస్తుంటారు. వీటి వల్ల శక్తి వచ్చేది నిజమే కానీ, పాలపొంగులా క్షణాల్లో వచ్చిన సత్తువ కాసేపట్లోనే తగ్గిపోతుంది. మళ్లీ నీరసించిపోతారు. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే ఆహారపు అలవాట్లను కాస్త మార్చుకోవాలి. అందుకోసం ఈ డైట్ సూత్రాలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఎర్లీ బ్రేక్‌ఫాస్ట్ : ఉదయం తొందరగా తినేవాళ్ల కంటే ఆలస్యంగా బ్రేక్‌ఫాస్ట్ చేసేవాళ్లలో అలసట, ఆందోళన ఎక్కువగా ఉంటాయని కొన్ని అధ్యయనాల్లో గుర్తించారు. కాబట్టి ప్రతిరోజూ ఉదయం పూట తొందరగా తినడం అలవాటు చేసుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఎంచుకోవాలి.

యోగా సాధన : యోగాసనాల వల్ల అలసట సమస్య రాదని ఎన్నో పరిశోధనలు తేల్చాయి. శ్వాసను క్రమబద్ధీకరించే ధ్యానంతోపాటు, శరీరానికి పటుత్వాన్నిచ్చే ఆసనాలు సాధన చేయడం అలవాటుగా చేసుకోవాలి.

గొంతెత్తి పాడితే : పాటలంటే చాలామందికి ఇష్టం. ఇలాంటి వాళ్లు కూనిరాగాలు తీస్తూ ఉండే బదులు గొంతెత్తి పాడితే ప్రయోజనమట. గట్టిగా పాడటం వల్ల ఉత్సాహం పెరిగినట్లే.. దేహంలో ఎనర్జీ లెవెల్స్ కూడా పెరుగుతాయని శాస్త్రీయంగా నిరూపితమైంది.

ఎనిమిది గ్లాసుల నీళ్లు : అలసటకు కారణం డీహైడ్రేషనే! మూత్ర విసర్జన సమయంలో అసౌకర్యంగా అనిపించడం, మూత్రం పసుపు రంగులో రావడం డీహైడ్రేషన్‌కు సూచికలు. ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి అంటే.. తగిన మోతాదులో నీళ్లు తీసుకోవడం లేదని గ్రహించాలి. ప్రతి రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగితే డీహైడ్రేషన్ ముప్పు ఉండదు.

ఇవి తిందాం : బాదం, పల్లీలు అప్పుడప్పుడూ తింటే అలసట అనేది తెలియదు. వీటితోపాటు దాల్చిన చెక్క, పుదీనా, మిరియాలు దేహంలో ఉత్తేజాన్ని నింపి అలసట లేకుండా చేస్తాయి.

పాన్‌కార్డులు మార్చేసిన కేంద్ర ప్రభుత్వం.. పాతవి పని చేయవా?

కూడా పటిష్ఠంగా ఉంటాయి. సైబర్ ముప్పులు, అనధికారిక యాక్సెస్‌ల నుంచి వినియోగదారులకు సంరక్షణ ఉంటుంది. ఇందుకు అనుగుణంగా స్ట్రాంగ్ ప్రోటోకాల్స్ అమల్లోకి వస్తాయి. ఇక పాన్ డేటా వాల్ట్‌తో పాన్ వినియోగదారుల డేటా కూడా సురక్షితంగా ఉంటుంది. పాన్ డేటాను సురక్షితంగా స్టోర్ చేయడం తప్పనిసరిగా మారిపోతుంది.

పాతది పని చేయాదా?

పాన్ 2.0 ప్రాజెక్ట్ ద్వారా వేగవంతమైన, సులభమైన సేవలు అందుబాటులోకి వస్తాయి. అయితే ఇప్పటికే అమలులో ఉన్న పాన్‌కార్డ్ కూడా చెల్లుబాటు అవుతుంది. కొత్త పాన్ నంబర్ కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుత పాన్ కొత్త సిస్టమ్‌కు అప్‌గ్రేడ్ అవుతుందని వివరించారు. దరఖాస్తులు అవసరం లేకుండానే నూతన పాన్‌కార్డులు వినియోగదారులకు అందుతాయి. కొత్త పాన్‌కార్డ్ కోసం ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. నూతన పాన్ కార్డులతో కార్యకలాపాలు మెరుగవుతాయి. ధ్రువీకరణ కోసం క్యూఆర్ కోడ్ వంటి మెరుగైన టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. స్కాన్ చేసిన వెంటనే నిర్ధారణ పూర్తవుతుంది. తద్వారా సేవలన్నీ ఆన్‌లైన్‌లో పొందే వీలుంటుంది. తద్వారా అవాంతరాలు లేని సేవలు పొందవచ్చు.

ఉద్ధవ్ ఠాక్రే.. కొంప ముంచింది అదేనా..

చరిత్ర చెబుతోంది. వరుస పరాజయాల తర్వాత కూడా పడిలేచిన కెరటంలా అఖండ విజయాలు సొంతం చేసుకున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అదే సమయంలో కొన్ని పరాజయాలు భవిష్యత్తు అన్నదే లేకుండా చేసిన సందర్భాలు సైతం ఉన్నాయి. మహారాష్ట్ర తాజా రాజకీయ పరిణామాలను గమనిస్తే.. ఉద్ధవ్ ఠాక్రేకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ నిస్సందేహంగా జీర్ణించుకోవడం కష్టమే. అయితే నిలబడి కలబడుతూ భవిష్యత్తులో అధికారానికి తిరిగొస్తారా అన్నదే ఇప్పుడు క్లిష్టమైన మారింది. ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహం ఉద్ధవ్ ఠాక్రే వర్తమానాన్ని అగ్యమగోచరంగా మార్చింది.నిజానికి 2019లోనే ప్రజాతీర్పు భారతీయ జనతా పార్టీ (%దీఙీ%), శివసేన కూటమికి విజయాన్ని అందించింది. ఈ ఎన్నికల్లో 152 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 105 గెలుచుకుంది. 124 స్థానాల్లో పోటీ చేసిన శివసేన కేవలం 56 సీట్లను మాత్రమే గెలుచుకోగలింది. ఎక్కడైనా ఎక్కువ సీట్లు గెలుచుకున్న పార్టీకే ముఖ్యమంత్రి పదవి వరిస్తుంది. కానీ అందుకు భిన్నంగా నాటి శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే సీఎం పదవి తనకే ఇవ్వాలని పేచీ పెట్టారు. ఈ పేచీని కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లు తమకు అనుకూలంగా మార్చుకుని, ఆ సీఎం పదవి తామే ఇస్తామని, తమతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉద్ధవ్ ఠాక్రేకు ఆశజూపాయి.తనకు ముఖ్యమంత్రి పదవే ముఖ్యం తప్ప పార్టీ సిద్ధాంతంతో పనేముంది అన్న చందంగా.. సైద్ధాంతికంగా పూర్తి భిన్న ధృవాలుగా ఉన్న పార్టీలతో ఉద్ధవ్ ఠాక్రే కలిసి 'మహా వికాస్ అఘాడీ' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మిత్రద్రోహానికి పాల్పడ్డ శివసేనకు బుద్ధి చెప్పాలనుకున్నారో.. లేక ఆర్థిక రాజధాని ముంబైపై పట్టుకోసమో.. మొత్తానికి బీజేపీ చేపట్టిన ఆపరేషన్‌తో శివసేన నిట్టనిలువుగా చీలిపోయింది.

ఏకంగా 40 మంది ఎమ్మెల్యేలను చీల్చుకుని బయటికొచ్చిన ఏక్‌నాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టిన కమలనాథులు.. ఆ తర్వాత ఎన్సీపీని సైతం చీల్చి అజిత్ పవార్‌కు ఉప ముఖ్యమంత్రి పదవినిచ్చి తమ సంకీర్ణ సర్కారును పటిష్టం చేసుకున్నారు. ఇదంతా అందరికీ తెలిసిన కథే. ఈ కథలో అసెంబ్లీ ఎన్నికలు ఊహించని మలుపులు తీసుకొచ్చాయి.

ప్రతిపక్ష నేత హోదా సైతం దక్కని దైన్యం!

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు వరకు, మహా వికాస్ అఘాడి మెజారిటీ సాధిస్తే ముఖ్యమంత్రి పదవి తమకే దక్కాలంటూ శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం), కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చర్చించుకున్నారు. వారొకటి తలిస్తే విధి మరొకటి తలచింది అన్నట్టుగా.. ముఖ్యమంత్రి పదవి కాదుకదా.. కనీసం అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా సైతం దక్కని స్థితి నెలకొంది. ప్రతిపక్ష హోదాకు అవసరమైన కనీస సంఖ్య 29కి అఘాఢీ కూటమిలో ఏ ఒక్క పార్టీ చేరుకోలేకపోయింది. గుడ్డిలో మెల్ల నయం అన్న చందంగా ఆ కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తుందనుకున్న కాంగ్రెస్ కంటే శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) వర్గమే 20 స్థానాలు సాధించి పెద్ద పార్టీగా నిలిచింది. ఉద్ధవ్ రాజకీయ ప్రయాణం 2003లో శివసేన నాయకత్వాన్ని స్వీకరించినప్పటి నుంచి సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగింది. ఆయన నాయకత్వాన్ని సవాల్ చేస్తూ తిరుగుబాట్లను సైతం ఎదుర్కొన్నారు. 2009లో రాజ్ ఠాక్రే విబేధించి 'మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన' పేరుతో వేరు కుంపటి పెట్టుకున్నారు. ఆ పార్టీ శివసేనకు ముప్పుగా మారి 'కొత్త శివసేన'గా చలామణి అయింది. ఆ తర్వాత నారాయణ్ రాణే కూడా తిరుగుబాటు చేశారు. అయినా సరే నిలదొక్కుకున్న ఉద్ధవ్ ఠాక్రే.. 2022లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన తిరుగుబాటుతో పార్టీ అసలు పేరు, ఎన్నికల గుర్తును కోల్పోవాల్సి వచ్చింది. అయినా సరే.. లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబర్చిన ఉద్ధవ్ ఠాక్రేకు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం పార్టీ ఉనికికే ప్రమాదం తెచ్చిపెట్టింది.

ఫలించని 'సానుభూతి' అస్త్రాలు

ఏక్‌నాథ్ షిండే పార్టీని చీల్చి బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని తనకు జరిగిన వెన్నుపోటుగా పేర్కొన్న ఉద్ధవ్ ఠాక్రే.. అదే అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తూ ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. అలాగే తనకు ద్రోహం చేసిన ఏక్‌నాథ్ షిండేను, ఆయన వర్గం నేతలను దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సానుభూతి అస్త్రం కొంతమేర పనిచేసినా.. పదే పదే అదే అంశం ఆధారంగా ఓట్లు పొందడం సాధ్యం కాదని అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. షిండే సర్కారు మహారాష్ట్ర కంటే గుజరాత్‌కే (మోదీ-షా) ఎక్కువ అనుకూలం అంటూ చేసిన విమర్శల్ని సైతం ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు.

సిద్ధాంతం గాలికొదిలి.. సెక్యులర్ ముసుగు తొడిగి..

ఉద్ధవ్ రాజకీయ గమనంలో ఎన్ని ఒడిదుడుకులు, తిరుగుబాట్లను ఎదుర్కొన్నా మళ్లీ నిలదొక్కుకున్నారు. కానీ 2019లో సైద్ధాంతికంగా బద్ధశత్రువులైన కాంగ్రెస్, ఎన్సీపీలతో జట్టు కట్టడం ఉద్ధవ్‌ను మెజారిటీ హిందువులకు దూరం చేసింది. హిందూ హృదయ సామ్రాట్‌గా జనం చేత పిలిపించుకున్న బాలా సాహెబ్ ఠాక్రే (బాల్ ఠాక్రే) నెలకొల్పిన శివసేన' అతివాద హిందూ రాజకీయ పార్టీ అనడంలో సందేహం లేదు. హిందూత్వ భావజాలంతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ (%దీఙీ%)ని మించి హిందూత్వ వాదాన్ని శివసేన ప్రదర్శించేది. భావసారూప్యత కారణంగా ఈ రెండు పార్టీలు కలిసి అనేక సంవత్సరాలుగా ప్రయాణం సాగించగలిగాయి. కానీ ఉద్ధవ్ ఠాక్రే సెక్యులర్ ముగుసు తొడిగి మైనారిటీ మెప్పు పొందే రాజకీయ వైఖరిని ప్రదర్శించే కాంగ్రెస్, ఎన్సీపీలతో జట్టుకట్టడం తన రాజకీయ ప్రయాణానికి చరమగీతం పాడినట్టయింది. బాల్ ఠాక్రే హయాంలో మిలిటెంట్ హిందూత్వ పోరాట వైఖరి నుంచి సెక్యులర్ జోన్లోకి అడుగుపెట్టడం ఆ పార్టీ శ్రేణుల్ని జీర్ణించుకోలేకుండా చేసింది. అదే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుకు పూర్తి మద్దతు లభించేలా చేసింది.

సవాళ్లను అధిగమిస్తేనే భవిష్యత్తు

తాజా ఎన్నికల్లో ఓటమి తర్వాత తన విధేయులను నిలబెట్టుకోవడం ఉద్ధవ్‌కు మరో సవాలుగా మారింది. రాజకీయ నాయకులు సహజంగానే మంచి అవకాశాలు ఉన్న వర్గాల వైపు ఆకర్షితులవుతారు. పైగా వారు ఏ భావజాలాన్ని ఇష్టపడి వచ్చారో ఆ భావజాలం పార్టీలో కొరవడినప్పుడు, తమకు నచ్చిన భావజాలం కల్గిన ఇతర పార్టీల్లోకి ఫిరాయించేందుకే ఆసక్తి చూపుతారు. ఇప్పుడు శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) పార్టీ తరపున గెలిచిన 20 మందిని కాపాడుకోవడంతో పాటు పార్టీ శ్రేణుల్లో ఈ పరాజయభారాన్ని మర్చిపోయేలా రాజకీయ పోరాటాలకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.ముంబయి, థానే, పూణే, నాసిక్, సంభాజీనగర్ వంటి నగరాల్లో జరగనున్న మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు మరో ముఖ్యమైన సవాలుగా మారుతున్నాయి. శివసేన మూడు దశాబ్దాలుగా బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ని పాలించింది. ఇందులో అత్యధిక కాలం బీజేపీతోనే పొత్తు పెట్టుకుంది. ఇప్పుడు చీలిపోయిన బలహీనపడ్డ శివసేన ఓవైపు, తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బలంగా కనిపిస్తున్న శివసేన (ఏక్‌నాథ్ షిండే) వర్గం, బీజేపీలు మరోవైపు నిలిచాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ముంబైలో షిండే వర్గం (6) కంటే ఉద్ధవ్ పార్టీ ఎక్కువ సీట్లు (10) గెలుచుకోవడం ఆయనలో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. బీఎంసీ ఎన్నికల్లో పట్టు నిలబెట్టుకుంటే.. పార్టీ శ్రేణుల్లో కొంత భరోసా నింపే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే ఉద్ధవ్ భవితవ్యం ప్రశ్నార్థకమేనని వ్యాఖ్యానిస్తున్నారు.

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం..

- ఆరు గంటలైనా అదుపులోకిరాని మంటలు

జీడిమెట్ల : జీడిమెట్ల పారిశ్రామి వాడలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. నాలుగు ఫైరింజన్‌లు, ఆరు వాటర్ ట్యాంకర్‌ల సాయంతో మంటలు ఆర్పేందుకు

ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఆరు గంటలుగా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నా ఇప్పటికి మంటలు అదుపు కాలేదు. ఘటనా స్థలంలో పరిస్థితిని జీడిమెట్ల సీఐ, బాలనగర్ ఏసీపీ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం లేదని పోలీసులు తెలిపారు. అయితే భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' పథకాన్ని తీసుకొచ్చిన కేంద్రం

సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్దిని పొందేలా చూస్తామని తెలిపారు. ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' విశేషాలు ఇవే..

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ద్వారా రీసెర్చ్ స్కాలర్‌లకు వనరులు మెరుగుపడనున్నాయి. దేశ విద్యారంగంలో పరిశోధన ఆధారిత సంస్కృతి పెంపొందుతుంది. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడనుంది. ఇప్పటికే ఉన్న 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వంటి కార్యక్రమాలకు ఊతం ఇవ్వనుంది.

వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం..

ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్‌లతో సమన్వయం చేస్తారు. దీంతో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 6,300 ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనా కేంద్రాలకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఈ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతారని అంచనాగా ఉంది. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనుంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది.

ప్రగతిశీలతకు మార్గదర్శి మన రాజ్యాంగం - ద్రౌపది ముర్ము

అన్నారు. పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పన జరుగుతుందన్నారు. కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు.

నిజమైన ప్రజాస్వామ్యం రాజ్యాంగమే..

లోకసభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26, భారత ప్రజల ప్రతినిధి అయిన రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రాత్మక రోజుని, ఈ ఏడున్నర దశాబ్దాల్లో రాజ్యాంగం నిజమైన ప్రజాస్వామ్య రాజ్యాంగంగా నిరూపించబడిందని అన్నారు. రాజకీయ స్వాతంత్రంతో పాటు సామాజిక- ఆర్థిక స్వతంత్ర దిశలో మనం అనేక కోణాలను సాధించామన్నారు. రాజ్యాంగాన్ని స్వీకరించిన 75 అద్భుతమైన సంవత్సరాలు భారతీయులందరికీ ఒక ప్రత్యేకమైన విజయమని అన్నారు.

భారత రాజ్యాంగం దేశానికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మార్గదర్శక సూత్రాలను అందించిందని.. ప్రాథమిక హక్కుగా, పౌరులకు వారి ఆకాంక్షల స్వయం పాలన సాగిందని పేర్కొన్నారు. దేశానికి విధేయత చూపే పౌరులను సిద్ధం చేసే పాత్రను పోషించే విధులను విలీనం చేశారని చెప్పారు, మన రాజ్యాంగం రాష్ట్ర విధాన మార్గదర్శక సూత్రాల ద్వారా పాలనకు మార్గనిర్దేశం చేసిందని అన్నారు.

సమానత్వం రాజ్యాంగం అభిమతం

నుంచీ రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు. రాజ్యాంగ రచనలో పాల్గొన్న ఏపీ మేధావులకు నివాళులర్పించాలని కోరారు. వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, సవిత, ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల చీఫ్ సెక్రెటరీలు, సెక్రెటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును మనం వేడుకగా జరుపుతున్నామని చెప్పారు.. కాగా, ఓటుతో రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నామని, ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు.

సమానత్వం రాజ్యాంగం అభిమతం

మనం వినూత్న భావనతో ఆలోచించడం మానేశామని అన్నారు.. చాలా దశాబ్దాలుగా మనం ఆధారపడే వారుగానే ఆలోచించామన్నారు. రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ పట్టుదలతో రాజ్యాంగం రచించుకున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు . మన రాజ్యంగాన్ని చదివి భవిష్యత్తులో సవాళ్లను కూడా ఊహించి ప్

నూతన గ్రామపంచాయతీ శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26:మంగళవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయితీ భవనం నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 26 :ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు ఆర్ ఎస్ ఐలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

గొల్లపెల్లి (మన వెలుగు) నవంబర్ 26 :మండల కేంద్రానికి చెందిన ముబీన్ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్ గంగాధర్ నేరెళ్ల మహేష్ గడప రవి కంది వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు, మసీదులు,చర్చిల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి

-సీఐ రాం నర్సింహారెడ్డి

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్లో మంగళవారం దేవాలయాలు,మసీదులు మరియు చర్చిల నిర్వహకు లతో ఏర్పరిచిన సమావేశంలో ధర్మపురి సీఐ నర్సింహారెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని, అసాంఘిక కార్యక్రమాల గురించి వెంటనే సమాచార ఇవ్వాలని,గం జాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని మరియు సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నోట్ బుక్ ల పంపిణీ

ముధోల్ (మన వెలుగు) నవంబర్ 26 : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని లోకేశ్వరం మండలం రాజుర గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మా అమ్మానాన్న పౌండేషన్ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకు పూలమాలవేసి నివాలి అర్పించడం జరిగింది. ఆతరువాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆంజనేయులు దాదాపు 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె రాజేశ్వర్, మాజీ సర్పంచ్ ముత్తగౌడ్ విడిసి చైర్మన్ దాసరి ప్రవీణ్ పాఠశాల కమిటీ చైర్మన్ సాయి ప్రసాద్ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు ఆర్లా మోహన్ అర్లా విలాస్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

- రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 26 :భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళ వారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగం లోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బం దులు కలగకుండా పలు చట్టాలను రూపొందించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రూపొందిం చిన ఆ మహనీయుడు పండిత్ జవహర్లాల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి పార్లమెంట్లో ఆమోదింప చేశారని, కొంతమంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని, మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు జన్ను రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి

- నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 26 :ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదిం చవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవి ధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలిం చారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాల న్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్య క్రమంలో డీఎస్పీ రఘు చందర్, సిఐ కృష్ణ రెడ్డి , ఎస్సైలు సుధాకర్ దత్తాత్రి ,కుమారస్వామి , సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 12,250 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం

-12 కోట్లతో వనపర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 26 :రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మారుమూల పల్లెలను సైతం అభివృద్ధి పదంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 12250 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే వనపర్తి నియోజకవర్గంలో సైతం 12 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు మొదలైనట్లు తెలిపారు. పెద్దమం దడి మండలం మంగంపల్లి గ్రామంలో మంగళవారం ఆయన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించిందని గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలను, నూతన అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణాలను, పొలం బాటలను, రైతులకు వ్యవసాయోగ్యమైన పాంపాండ్స్, వర్మి కంపోస్ట్ ఫిట్ నిర్మాణాలను గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణాలను, నర్సరీ అభివృద్ధిని, చెక్ డ్యామ్ ల నిర్మా ణం గల్లి కంట్రోల్ వాల్సు లాంటి అనేక అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ అభివృద్ధి పనులు రైతులకు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్ ను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య, డిఆర్డిఏ పిడి ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ పెద్దమందడి ఎంపీడీవో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణానికి అడ్డు పడుతున్న దుండిగల్ బిఆర్ఎస్ కౌన్సిలర్

శ్రీనివాస్ యాదవ్ పై రెవిన్యూ అధికారులకు పిర్యాదు

కుత్బుల్లాపూర్ (మన వెలుగు) నవంబర్ 26 :రోడ్డు నిర్మాణానికి అడ్డు పడుతున్న దుండిగల్ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ పై వీరహనుమాన్ కాలనీ సభ్యులు రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దుండిగల్ గ్రామం సర్వే నెంబర్లు 24 26 94 లో 60 గజాల ప్లాట్లను సుమారు మూడు వందల మందిమి 2008.2009లో కొనుగోలు చేసాం అని . పాట్లను పూనాదులు వేసుకుని అప్పుడు అప్పుడు చూస్తూ పాట్లను కాపాడు కొన్నాం. అన్నారు. ఈ మధ్య టిఆర్ఎస్ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ దారి ప్రక్కన ఉన్న పెంటా కుప్పలని చదును చేసి ప్లాట్లు చేసాడు. ఆ ప్లాట్ల దారి నుండి మా ప్లాట్లలోకి దారిలో పొనివ్వ కుండ అడ్డుపడుతున్నాడని వారు ఆరోపించారు. ఈ దారిలో రైతులే పొవాలి తప్ప ప్లాట్లదారులు పొవద్దు అని భయపేట్టుతున్నాడని ఆరోపించారు.. ప్లాటుకు కొంత డబ్బులు ఇస్తేనే దారి నుండి వేల్లాలని ఇబ్బంది పడుతున్నారని, గ్రామ ప్రజలు ఆ పెంటల భుమి ప్రభుత్వ భూమి అంటున్నారు. గత యబై సంవత్సరాలుగా ఈ దారి వెంటనే నడచి వెల్లేవారమని గ్రామస్తులు చెబుతున్నారు. 2008నుండి ఇన్ని సంవత్సరాలుగా మిమ్మల్ని ఎవరు ఇబ్బంది పెట్టలేదన్నారు ఇప్పుడు టిఆర్ఎస్ కౌన్సిలర్ దౌర్జన్యంగా మా నుండి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని అన్నారు . కావున మాకు దారి సమస్య తీర్చి యదావీదిగా దారిని చూపాలని రెవిన్యూ అధికారు లకు వినతిపత్రం అందజేశామన్నారు. త్వరలో కలెక్టర్ ను కలసి ప్రజలను ఇబ్బందులకు గురించేస్తున్న శ్రీనివాస్ యాదవ్ పై పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ టి పి సి సి జాయింట్ సెక్రటరీ పోలీసు జివేందర్ రెడ్డి, కాలనీ సభ్యులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో వివరాలను నమోదు చేసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

-ప్రతి కుటుంబం వివరాలను నమోదు చేయాలని అధికారులకు ఆదేశం

- సర్వే క్రమంలో ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలి

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సర్వేల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 26 :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాల్లో మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయించారు. పెద్దమందడి మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా తన సొంత గ్రామం అయిన మంగంపల్లికి వెళ్ళిన ఎమ్మెల్యేతో సర్వే అధికారులు కుటుంబ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో అధికారులు చేపట్టిన సర్వేకు గ్రామస్తులు సమన్వయం పాటిస్తూ ప్రతి కుటుంబం తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. వివరాల నమోదు కోసం ఇళ్ల వద్దకు వచ్చే సర్వే బృందానికి కుటుంబ సభ్యులందరూ పూర్తిస్థాయిలో సహకరించి వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైతం ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవగాహన కల్పిస్తూ సర్వేను పర్యవేక్షించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీగారెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారు లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ ని సన్మానించిన సందన వేణి మహేందర్ యాదవ్



శేర్లింగంపల్లి (మన వెలుగు) నవంబర్ 26 :హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజ్ యాదవ్ ని సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆదర్శనగర్ న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్ సాధనవేణి మహేందర్ యాదవ్ పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్, పాక స్వామి యాదవ్, ఎడ్ల మహాలింగం యాదవ్, మణికంఠ గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీల పట్ల జరుగుతుంది అని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రావలసిన వాటా విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో తెలంగాణ కర్ణాటక భారతదేశవ్యాప్తంగా జనాభా దామాషా పద్ధతిని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వాటా కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన అణగారిన వర్గాలు పోరాడుతున్నారు. వాటా కోసం కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఇంకా అణగారిన వర్గాలకు సరైన వాటా కోసం పోరాడాలని నాగరాజుకి విన్నవించారు. వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మా కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్టీ మైనార్టీలకు వెనుకబడిన అన్ని వర్గాలకు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన జనగణన చేపట్టి అన్ని వర్గాలకు రాజకీయం విద్యా ఉద్యోగ రంగాల్లో వాటా ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. త్వరలో జరగబోయే సర్పంచి జెడ్పిటిసి ఎలక్షన్లలో బీసీలకు అన్ని కులాల వారికి దామాషా పద్ధతి తో వాట కల్పించే విధంగా మేము కూడా ప్రభుత్వాన్ని అడిగి అన్ని ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం అధ్యక్షులు మధు యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, మైనార్టీ సంఘం ముస్తఫా, అశోక్ ముదిరాజ్, రజక సంఘం కృష్ణ, కుమ్మరి సంఘం దేవేందర్,బీసీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో 75 వ రాజ్యాంగ సమర్పణ దివస్ వేడుకలు

కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 26 :కూకట్ పల్లీ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన 75'వ రాజ్యాంగ సమర్పణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించారు, వర్ధిల్లాలి భారత రాజ్యాంగం అంటు వారు మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశ చరిత్రలో నవంబర్ 26 అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజు. మరీ ముఖ్యంగా ఆధునిక, లౌకిక, ప్రజాస్వామ్య, భారతదేశ నిర్మాణంలో చాలా ప్రాధాన్యత ఉంది. కారణం 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. అంటే సామ్రాజ్యవాదుల పాలన అంతమై, అధికారం భారత పాలక వర్గాల చేతుల్లోకి వచ్చింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగసభలో ముసాయిదాని ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత ఉన్నతమైనదైనా దాన్ని అమలు చేసేవారు ఉన్నతులు కాకపోతే అది ఒక చెడ్డ రాజ్యాంగంగానే నిరూపించబ డుతుంది అని చేసిన హెచ్చరిక చేశారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యాంగం లోని విలువలలో కాపాడుతూ రాజ్యాంగ ఫలాలను ఈ దేశంలోని ప్రతి పౌరునికి అందే విధంగా కృషి చేస్తూ, రాజ్యాంగానికి అనుగుణంగా ఈ దేశ ప్రతిష్టను కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటుతుంటే కొందరు మాత్రం వారి వారి పబ్బం గడుపుకోవడానికి నరేంద్ర మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఎంత ప్రచారం చేసిన ప్రజలు వారిని నమ్మలేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్సనపల్లి సూర్యారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు , బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హామీలు నెరవేర్చకుండా ప్రజా విజయోత్సవాలు ఎలా..?

హామీలు నెరవేర్చకుండా ప్రజా విజయోత్సవాలు జరపడం విడ్డూరం

ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే రామరావు పటేల్

ముధోల్ (మన వెలుగు) నవంబర్ 26 : భైంసా మండలంలోని వటోలి గ్రామంలో జరిగిన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వానికిఇన్నెల్లా ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం ఉన్నట్లు విమర్శించారు. "ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా ప్రజా విజయోత్సవా లు జరుపడం విడ్డూరం" అని ఆయన తెలిపారు. ప్రభుత్వ చర్యలపై మండిపడుతూ, గ్రామాల్లో మౌలిక సౌకర్యాల జాప్యం, రైతులకు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, పెన్షన్ల సమస్యలు ఎల్లప్పుడూ పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే జాతిపంచాయతీ పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ నిధులతో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలు జరుపుతున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో లాడ్ లి బహన్ పథకం వంటి అవకాశాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో మొజామ్, పాధి హామీ ఏపీవో శివలింగయ్య, మరియు అనేక గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖాన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడు...?

- మధ్యలోనే నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణం పనులు

- పట్టించుకోని పాలకులు అధికారులు

- సామాన్యుడికి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేదెన్నడో

ముధోల్ (మన వెలుగు) నవంబర్ 26 :నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ప్రస్తుతమున్న 30 పడకల ఆస్పత్రి భవనం శిథిలవస్తలో ఉండటంతో గతంలో గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. అంతేకాకుండా పనులను ప్రారంభిం చి పిల్లర్ల వరకే నిలిచిపోయింది. భవనిర్మాణ పనులు పూర్తి అయితే సకల సౌకర్యాలతో నియోజకవర్గ కేంద్రం ముధోల్ తో పాటు బాసర– తానూర్ లోకేశ్వరం మండలల నుండి వచ్చే రోలకు సైతం అత్యాధునిక నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి అన్న గంపెడు ఆశతో ఉన్న ప్రజలకు నిరాశ మిగిలించింది. నూతన ఆస్పత్రి భవన నిర్మాణం కోసం ముధోల్లోని జాతీయ రహదారి బైంసా–బాసర ప్రక్కన ఆసుపత్రి నిర్మాణ పనులను గతంలో ప్రారంభిం చారు. ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను మొదట్లో చురుకుగాకొనసాగించి పిల్లర్ల దశకు రావడంతో పనులను మధ్యలో నిలిపివేశారు. గత ప్రభుత్వం నిర్మాణ బిల్లులు చెల్లించకపోవడంతోనే సదరు కాంట్రాక్టర్ పనులను ఆదిలోనే వదిలి పెట్టారు. అయితే సుమారు సంవత్సరంన్నర దాటిన నియోజకవర్గం పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. దీంతో పాత ఆస్పత్రిలో కేవలం నామ మాత్రం వైద్య సేవలు అందుతున్నాయి. వైద్యులు ఉన్నప్పటికీ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు లేకపోవడంతో శస్త్రచికిత్సలు జరగటం లేదు. పలుమార్లు ముధోల్ నాయకులు, వివిధ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు, ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆందోళన చేసినప్పటికీ పాలకులకు మాత్రం స్పందించడం లేదన్న వాదనలు సర్వత్రావినిపిస్తున్నాయి. దీంతో వైద్యం అందని ద్రాక్షగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని ఆశపడ్డ స్థానికులకు మాత్రం నిరాశ ఎదురవుతుంది. ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని బిజెపి నాయకులు, స్థానిక పలువురు నాయకులు పత్రిక ముఖంగా కోరినప్పటికీ పాలకుల స్పందన మాత్రం కరువైందని పలువురు అంటున్నారు. ప్రతి ఎన్నికల్లో ముధోల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. అంటూ పలు సమావేశాల్లో కూడా పాలకులు, ముధోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రగల్భాలు పలికిన పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై పాలకుల ఒత్తిడి సరైన రీతీలో లేకపోవడం వల్లే ఆసుపత్రి నిర్మాణ పనులు ఆగిపోయాయని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత నాయకులు, ఒత్తిడి సక్రమంగా లేకపోవడం వల్లే ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చూడాలని నాయకులు, ప్రజలు పాలకులకు, అధికారులకు. విన్నవించినప్పటికి నిర్మాణం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. ముధోల్ మండల ప్రజలు వైద్యం కోసం బైంసా, నిజామాబాద్, మహారాష్ట్రకు మెరుగైన వైద్యం కోసం వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని పేద ప్రజలు వాపోతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని పేద ప్రజలు అంటున్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన నాయకులు గద్దెనెక్కిన తర్వాత సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆసుపత్రి శిరిలావస్థకు చేరువలో ఉంది. ఒక్కప్పుడు ఈ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడేది. ప్రస్తుతం ఔట్ పేషంట్ కే పరిమితం కావడం బాధాకరం. ప్రస్తుతం వైద్యుల, నర్సింగ్ స్టాఫ్ సంఖ్యను పెంచడంతో రోజుకు సుమారు 200 వరకు రోగులువస్తున్నారు. కానీ శస్త్రచికిత్స లు జరగడం లేదు. ఎక్స్రే మిషన్ తదితర సౌకర్యంలు లేవు. నూతన భవనం పూర్తి చేసినట్లయితే అన్ని సదుపాయాలు రోగులకు అందుతాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వం స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వము పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సి.ఆర్.ఆర్ గ్రాంట్ కింద మంజూరు కాబడి ఎండపెల్లి మండలంలోని సూరారం గ్రామం నుండి గోపాలరావు పేట గ్రామం వరకు 2 కోట్ల 30 లక్షల రూపా యల వ్యయంతో బిటి రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణానికి మంగళవారం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నోట్ బుక్ల పంపిణీ

ముధోల్ (మన వెలుగు) నవంబర్ 26 : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని లోకేశ్వరం మండలం రాజుర గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మా అమ్మానాన్న ఫౌండేషన్ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోకు పూలమాలవేసి నివాలి అర్పించడం జరిగింది. ఆతరువాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆంజనేయులు దాదాపు 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె రాజేశ్వర్, మాజీ సర్పంచ్ ముత్తగౌడ్ విడిసి చైర్మన్ దాసరి ప్రవీణ్ పాఠశాల కమిటీ చైర్మన్ సాయి ప్రసాద్ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు ఆర్లా మోహన్ అర్లా విలాస్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఇతనల్ పరిశ్రమను తరలించాలని రాస్తారోక రహదారిపైనే వంట వార్పు

నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :దిలావర్పూర్ మండలంలో చేపడుతున్న ఇతనల్ పరిశ్రమను తరలించాలని కోరుతూ మంగళవారం నాలుగు గ్రామాల ప్రజలు నిర్మల్ నుండి పైసజాతీయ రహదారిపై నిరసన రాస్తారోకో చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమను గ్రామం నుంచి తరలించాలని నినాదాలు చేశారు. గత నాలుగు నెలలుగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మంగళవారం రోజు రోడ్ ఎక్కిన దిల్వారాపూర్ మండల గ్రామస్తులు రోడ్డుపైనే వంట వరకు కార్యక్రమం నిర్వహించారు ఉదయం నుంచి పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు రైతులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్నారు వంట వార్పు కార్యక్రమం చేపట్టారు జిల్లా కలెక్టర్ అచ్చేంత వరకు నిరసన చేపడుతామాని తెలిపారు.

ప్రభుత్వ భూమికి ఇంటి నెంబర్ ఇచ్చిన వారిపై చర్యలు తహసిల్దార్ లింగం మూర్తి

ముధోల్ (మన వెలుగు) నవంబర్ 26: ప్రభుత్వ భూమికి ఇంటి నెంబర్ కేటాయించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ లింగమూర్తి అన్నారు. తానూర్ మండలంలోని బోరేగాం (కె)తో పాటు ఇతర గ్రామాల్లో కొందరు పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి సరైన భూమి ధృవపత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అక్రమదారులకు ఇంటి నెంబర్లు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారికి ప్రభుత్వ స్థలంలో ఇంటి నెంబర్ ఇస్తే విచారణ జరిపి సదురు పంచాయతీ కార్యదర్శులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

జిల్లా డా,ఎస్పీ జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి మన వెలుగు నవంబర్ 26:-జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో 75 వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ జానకి షర్మిల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రతిజ్ఞ చేయించారు 26వ నవంబర్ 1949 మన దేశ రాజ్యాంగం ఆమోదించబడిన రోజని, ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగం భారత దేశం దాని అన్నారు.

అభివృద్ధి పనులకు సీఎస్ఆర్ నిధులు మంజూరు

కెఎన్ఆర్ కంపెనీకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు

వనపర్తి ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 26 : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి మండలం, వనపర్తి పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు సీఎస్ఆర్ నిధుల నుంచి 50.50 లక్షలు మంజూరు చేసిన కెఎన్ఆర్ కంపెనీ యాజమాన్యానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ...రేవల్లి మండలంలో నిర్మించిన కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు వెళ్లేందుకు సిసి రోడ్డు నిర్మాణానికి 17.50 లక్షలు , శానాయపల్లి గ్రామంలోని సిసి రోడ్ల నిర్మాణానికి 3లక్షలు , వనపర్తి జిల్లా పట్టణ కేంద్రంలో నూతన వీధి దీపాల ఏర్పాటుకు రూ. 30 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేసిన కేఎన్ఆర్ కంపెనీ యాజమాన్యం నరసింహారెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తలమడ్రిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ సీఈవో

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని తల మడ్రి గ్రామపంచాయతీలో... రాజ్యాంగ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాపాలన విజయోత్సలతో పాటు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతున్నామని. మంగళ వారం జిల్లా పరిషత్తు సీఈఓ జితేందర్ రెడ్డి తలమడ్రి గ్రామ పంచాయతీ ని విసిట్ చేయడం జరిగింది.. తలమడ్రిలో కాటిల్ షెడ్ కొరకు భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామపం చాయతీ ఎంపీడబ్ల్యు వర్కర్ కు సన్మానం చేయడం జరిగింది.. అదే విధంగా వంద రోజులు ఉపాధి హామీ పనిని పూర్తి చేసుకున్న ఈజీఎస్ వర్కర్లకు సన్మానం చేయడం జరిగింది..అనంతరం రాజ్యాంగ పీఠికలోని అంశాలను ప్రతిజ్ఞ చేయించి వాటి యొక్క స్ఫూర్తిని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తల మడ్రి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ గోవింద్ నాయక్, ఏపీవో నరేందర్ గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఈజియస్ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు, ఈజీఎస్ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అదనపు పాలనాధికారి శ్యామలా దేవి

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్, పాలిటెక్నిక్ కళాశాల లలో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలను పరిశీ లించిన అనంతరం జిల్లా కేంద్రం లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్, మహాత్మ జ్యోతి బా పూలే హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా మెనూ చార్ట్ నీ పరిశీలించి మంగళవారం మెనూనే అడిగి తెలుసు కొని స్వయంగా పరిశీలించారు. భోజనం అందించే ప్రాం తం పరిశుభ్రంగా ఉండాలనీ,వంట పాత్రలు, వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థు లకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనంపై ఆరా తీశారు.

రైతు పండగ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

మంత్రుల ప్రత్యేక సమీక్షా సమావేశంలో

పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (మనవెలుగు) నవంబర్ 26 :నవంబర్ 30న ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల బహిరంగ సభ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎస్ శాంత కుమారి అధ్యక్షతన మంత్రుల ప్రత్యేక సమీక్ష సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభ సందర్భంగా వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్టాల్స్ ఏర్పాట్ల పై..అన్ని నియోజకవర్గాల నుంచి సమావేశానికి పెద్ద ఎత్తున చేయు జన సమీకరణ, ఇతరత్రా అంశాల పై సమీక్షించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావే శంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగే శ్వర రావు, మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ , జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని నియోజకవ ర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

జిల్లా ప్రజలకు భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృ త్వాలను అందిస్తూ రూపొందించబడి, 1949, నవంబర్ 26 న ఆమోదించబడిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ శ్యామలాదేవి.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తన ఛాంబర్ లో భారత రాజ్యాంగ వేడుకలను నిర్వహించారు.భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వా మ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులంద రికీ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యా న్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో. వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించ డానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందిం చుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుం టున్నామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, రెవెన్యు విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో నూతనంగా అంగన్ వాడి భవన నిర్మణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను గ్రామస్తులు సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శాలువతో సన్మానిం చి వారి సేవలను గుర్తించి అభినందించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాబా సాహెబ్ అంబె డ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామస్తులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిగిలిన ప్రతీ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు మరియు ఎక్కడ అవసరం ఉంటే అక్కడ అంగన్ వాడి భవనాలను నిర్మించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ ఎన్నిక

జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 26 :జగిత్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు తూము రవీందర్ ఎన్నికల అధికారి మరియు గంగుల సంతోష్ కుమార్ మాజీ టీజీవో జగిత్యాల అధ్యక్షులు సమక్షంలో స్థానిక విశ్వకర్మ భవన్ ఫంక్షన్ హాలులో కార్యవర్గాన్ని అంతటిని ఏకగ్రీవంగా సమిష్టి నిర్ణయంతో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కందుకూరి రవిబాబు ప్రధాన కార్యదర్శిగా మామిడి రమేష్ అసోసియేటెడ్ అధ్యక్షులుగా అరిగెల అశోక్ కోశాధికారిగా గణేష్ లతోపాటు మొత్తం 20 మంది తో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్ర మానికి రాష్ట్ర సంఘం తరఫున ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు శ్యామ్ ఉపేందర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి శిరీష శిరీష హాజరయ్యారు.ఈ సందర్భం గా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత టీజీవో సంఘం ఏర్పడిన నుండి ఉద్యోగు ల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఉద్యోగులకు రావలసిన అన్ని సదుపాయాలు రావాలని మరియు పెండింగ్లో ఉన్న బిల్లులు మెడికల్ బిల్లులు పదవి విరమణ పొందిన వారి పెన్షన్ బిల్లులు అన్నీ కూడా సత్వరమే చెల్లించాలని, ప్రభుత్వాన్ని కోరడమైనదని ఇదే అంశాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని కూడా తెలిపారు. మేనిఫెస్టోలో ఏదైతే ఉద్యోగుల సమస్యల గురించి పరిష్కరిస్తామని ఎజెండాలో తెలిపారో ఆ అంశాలను తప్పకుండా తూచా తప్పకుండా పరిష్కరించాలని సమావేశంలో అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు.ఉద్యోగుల హక్కులను కాపా డుట కొరకు రాష్ట్రంలోని 200 పైబడిన సంఘాలతో టి జేఏసీ ఏర్పాటు చేయడమైనదని తప్పకుండా సమస్యల సాధనకు పోరాడుతామని తెలిపారు. ఈ సందర్భంగా టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు సమస్య పరిష్కారా నికై నిరవధిక పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో రోజూ గుప్పెడు పల్లీలను తినడం మరిచిపోకండి..!

చలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారు. అయితే కొన్ని రకాల ఆహారాలను మాత్రం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాదు, మనకు ఈ సీజన్‌లో అవసరం అయిన పోషణను అందిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇక చలికాలంలో తినాల్సిన అతి ముఖ్యమైన ఆహారాల్లో పల్లీలు కూడా ఒకటి. పల్లీలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని ఈ సీజన్‌లో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పల్లీలను చలికాలంలో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది.

చాలా మంది చలికాలంలో బద్దకంగా ఉంటారు. పనిచేయాలంటే ఉత్సాహం ఉండదు. అలాంటప్పుడు కాసిన్ని పల్లీలను తినాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పల్లీలను ఉడకబెట్టి తింటే రోజంతటికీ కావల్సిన శక్తి, పోషకాలు లభిస్తాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి ఉండవు. కనుక పల్లీలను చలికాలం తింటే బద్దకాన్ని పోగొట్టుకోవచ్చు. పల్లీలను తినడం వల్ల మనకు విటమిన్ ఇ లభిస్తుంది. ఇది మన శరరీంలో ఇమ్యూనిటీని పెంచుతుంది. చలికాలంలో మనకు సహజంగానే దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ పల్లీలను రోజూ గుప్పెడు తింటే ఈ సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారికి సైతం పల్లీలు ఎంతో మేలు చేస్తాయి.

చలికాలంలో మన చర్మం పగులుతుంది. కానీ పల్లీలను తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలకుండా నిరోధించవచ్చు. పల్లీలలో ఉండే విటమిన్ ఇ చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది చలికాలంలో చర్మాన్ని తేమగా ఉంచుతుంది. దీంతో చర్మం మృదువుగా మారి పగలకుండా ఉంటుంది. చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మంలో సహజసిద్ధమైన కాంతి పెరుగుతుంది. పల్లీలలో మన శరీరానికి ఎంతో అవసరం అయిన మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్ ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు పల్లీలను తింటుంటే త్వరగా కోలుకోవచ్చు.

పల్లీలను తినడం వల్ల మన శరీరంలో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ రిలీజ్ అవుతుంది. ఇది మన మూడ్‌ను మారుస్తుంది. దీంతో మనం ఉత్సాహంగా ఉంటాం. చురుగ్గా పనిచేస్తాం. చలికాలంలో వచ్చే బద్దకం పోతుంది. అలాగే మూడ్ మారి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీని వల్ల రాత్రి పూట చక్కగా నిద్రపడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు.

పల్లీలను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అందువల్ల పల్లీలను మనం ఈ సీజన్‌లో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. పల్లీలను తింటే రక్తంలోని షుగర్ స్థాయిలు కూడా తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం. ఇలా పల్లీలను చలికాలంలో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. కనుక వీటిని ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి.